17వ
సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,24 మే 2024


# 25న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

## - జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పా మణి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షలు ఈ నెల్ 25 వ తేదీన ఏలూరు జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా సమన్వయ అధికారి డి.పుష్పా మణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడూతూ ఏలూరు జిల్లాలో మే 25వ నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షలకు 320 అభ్యర్థులు హాజరు అవుతారని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు గాను ఏలూరులో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇందులో సిద్దార్ద క్వెస్ట్ సి.బి.ఎస్.ఇ స్కూల్,ను, ఏలూరు ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీలోనూ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష లు ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అవుతుందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 7.30 గంటల నుండి 8.15 వరకు, గ్రేస్ పీరియడ్ కలుపుకుని 8.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షా హాలుకు అనుమతించే ముందు పురుషులు,మహిళలకు వేర్వేరుగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. కంప్యూటర్ సిస్టంలో వర్చువల్ కాలిక్యులేటర్ ప్రదర్శించబడదని తెలిపారు. పరీక్షా నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ వ అమలులో ఉంటుందని తెలిపారు.

# ప్రశాంతంగా,పారదర్శకంగా,పటిష్టంగా ఓట్లలెక్కింపు

- అవాంఛనీయ సంఘటలకు పాల్పడితే కఠిన చర్యలు
- రాజకీయ పక్షాల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు.స్థానిక కలెక్టరేట్ లో గురువారం ఆయా రాజకీయపార్టీలప్రతినిధులతోసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసజావుగా,ప్రశాంతంగా,పారదర్శకంగా, పటిష్టంగా ఓట్లలెక్కింపు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఆదిశగా అభ్యర్దులు,రాజకీయ పక్షాలు సహకరించాలన్నారు. అభ్యర్థులు వారి కౌంటింగ్ ఏజెంట్లగాపంపేవారిపూర్తివివరాలనుఫారం-18 లో ఈనెలాఖరు నాటికి సమర్పించాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియ అనంతరం 15రోజులపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా ముందస్తు పూర్తి భద్రతా చర్యలు అమల్లో ఉంటాయన్నారు. కౌంటింగ్ ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందన్నారు.ముందుగాపోస్టల్బ్యాలెట్లెక్కింపు జరుగుతుందన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్ధులవిజయోత్సవాలకుసంబంధించిఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పామణి,వివిధ రాజకీయ పార్టీలకుచెందినప్రతినిధులుటి.ఆర్.ఆర్.మోహన్ రావు(వైఎస్ఆర్ సిపి),యంఎల్ఎస్ఎకుమార్(కాంగ్రేస్),కె.బాలకృష్ణ (తెలుగుదేశం), బి.రాజు(నవరంగ కాంగ్రేస్ పార్టీ), డి.ఆదర్ష్ (లిబరేషన్ కాంగ్రేస్ పార్టీ), కలెక్టరేట్ ఎవో కె.కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశాంతికి భంగం కలిగించొద్దు







- 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్
- 44 సెక్షన్,30 పోలీస్ యాక్ట్

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి రాజకీయ పార్టీ ప్రతినిధులు,కార్యకర్తలతో సార్వత్రిక ఎన్నికల ముగిసిన నేపథ్యంలో జరిగిన కొన్ని సంఘటనలు నేపథ్యంలో జూన్ 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ సందర్భముగా రాజకీయ పార్టీ ప్రతినిధులు,కార్యకర్తలతో ముందస్తుగా ప్రజాశాంతికి భంగం కలగకుండా ఉండేలాగా సమావేశాన్ని గురవారం గిరిజన భవన్లో నిర్వహించారు. జూన్ 4 వ తేదీ సి.అర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ఎన్నికల కౌంటింగ్ శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా ఏలూరు టౌన్లో అన్ని రాజకీయ పార్టీలప్రతినిధులు,లీడర్లతోజిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 6 వరకు జిల్లాలోఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్,30 పోలీస్ యాక్ట్లు అమల్లో ఉన్నందున ప్రజలు నలుగురికి మించి ఒకచోట గుంపుగా ఉండరాదని,కౌంటింగ్ రోజు అనవసరంగా రోడ్ల మీదకు వచ్చి గొడవలకు కారకులై క్రిమినల్ కేసుల్లో ఇరుక్కోవద్దని అన్నారు. రెచ్చగొట్టే చర్యలు, ఇతరులను కించపరిచే వ్యాఖ్యలు చేయరాదని, అన్ని రాజకీయ పార్టీల వారు శాంతియుతంగా ఉండాలని ముందస్తుగా అనుమతులు లేకుండా ఊరేగింపులు,ర్యాలీలు చేయరాదని ఎస్పి వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జి స్వరూపారాణి, ఎస్.బి ఇన్స్పెక్టర్మల్లేశ్వరరావు,ఏలూరుడిఎస్పి ఈ శ్రీనివాసులు,ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ,కైకలూరు రూరల్ ఎస్సై రామకృష్ణ,పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు, ప్రధాన అనుచరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ల వద్ద భద్రతా చర్యలు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక విష్ణు కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ల వద్ద కల్పించిన భద్రతా చర్యలను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం పరిశీలించారు. రోజువారీ తనిఖీలో భాగంగా స్ట్రాంగ్ రూమ్లను జిల్లా రెవెన్యూ అధికారితో కలిసి తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్కు వేసిన తాళాలను, సీళ్లను పరిశీలించారు.అక్కడ పరిస్థితులను గమనించారు. భద్రతా సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు అనువైన హాల్స్ను పరిశీలించారు. లెక్కింపుకు అనువుగా వున్న టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. తొలుత ఓట్ల లెక్కింపు రోజున మీడియాకు ఫలితాల వివరాలను అందించేందుకు గాను మీడియా సెంటర్ ఏర్పాటు చేయనున్న క్రమంలో సంబంధిత భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.


## కొప్పర్రులో వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం



**నర్సాపురంరూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని కొప్పర్రు గ్రామం లో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఇటీవల నిర్వహించారు. గురువా రం స్వామి వారి విగ్రహాన్ని గ్రామ మంతా ప్రదర్శిస్తూ గ్రామ ఉత్సవం జరిపించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో భక్తులుపెద్దఎత్తునపాల్గొనిస్వామి వారి ఆశీర్వచనాలుతీసుకున్నారు.గ్రామానికి చెందినప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఆధ్యాత్మికవేత్తలుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

: లయన్స్ క్లబ్ గవర్నర్ నళిని దేవి





**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఏ నళిని దేవి అన్నారు. ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు వేసవిశిక్షణ తరగతుల్లో భాగంగాగురువారంకార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం పెరిగి పర్యావరణానికి ప్రమాదం ఏర్పడిందని, పిల్లలు చిన్న వయసు నుండే మొక్కలు నాటడం నేర్చుకుని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వేసవి శిక్షణా తరగతులలో భాగంగా నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞాన సర్వస్వాలు,చదివించారు.

పిల్లలకు మొక్కలు,స్నాక్స్పంపిణీ చేసినారు.స్పోకెన్ ఇంగ్లీష్ ,యోగమెడిటేషన్, గణితంలో మెలకువలు,క్రాఫ్ట్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. స్కూల్అసిస్టెంట్ జి శ్రీనివాస్ ,స్కూల్ హెచ్ఎం నాగలక్ష్మి, సుధీర్ మోహన్,సూర్యం బాబు, ప్రవీణ్ ,జీవన్ రిసోర్స్ పర్సన్స్గా వ్యవహరించారు.కుమారి,శ్రీనివాస్,సూర్యనారాయణ పిల్లలు తల్లిదండ్రులు గ్రంథాలయపాఠకులు తదితరులు పాల్గొన్నారు.జూన్ 7వ తేదీవరకు జరిగేఈసమ్మర్క్యాంపులోపిల్లలందరూ పాల్గొనవల సిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి కోరారు.

# రూ.10 లక్షల 55 వేల విలువైన గంజాయి స్వాధీనం

- ఇద్దరి అరెస్టు : ఎస్ఇబిడి అధికారుల వెల్లడి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై స్పెషల్ ఎంప్లాయిమెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపిన జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఏలూరు యస్.ఇ.బి. స్టేషన్ దర్యాప్తు అధికారి: కె.విద్యాసుధాకర్ రూ.10 లక్షల 55 వేల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేశారు. ముద్దాయిల పేర్లు వివరములు జుమీర్ పింజరీ బరమతి గ్రామం,అతిక్యూ అహ్మద్, బివన్ గ్రామం,తానే జిల్లా, మహారాష్ట్ర స్టేట్,స్వాధీనం చేసుకున్న గంజాయి వివరములు 8 గోనెసంచులలో ఒక్కొక్క సంచిలో 10 పాకెట్లు కలవు ఒక్కొక్క పాకెట్ నందు 2 కేజీల గంజాయి కలదు మొత్తంగా 160 కేజీల గంజాయి సార్కిఫియో కారు,స్మార్ట్ ఫోన్ వాటి మొత్తం విలువ రూ.10 లక్షల 55 వేలు గా పేర్కొన్నారు. - కేసు వివరములు -పెదపాడు మండలం, కలపర్రు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలలో భాగముగా యస్.ఇ.బి. స్టేషన్ అధికారులు తనిఖీలు చేయగా ఒక కారులో సుమారు 8 గోనెసంచులలో ఒక్కొక్క సంచిలో 10 పాకెట్లు కలవు ఒక్కొక్క పాకెట్ నందు 2 కేజీల చొప్పున గంజాయి ఉన్నట్టు గుర్తించారు. మొత్తంగా 160 కేజీల గంజాయి,ఫోన్ వాటి విలువ రూ.10 లక్షల 55వేలు గంజాయిని మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు కేసు దర్యాప్తులో భాగంగా గంజాయి ముద్దాయిలను గుర్తించి వారిని అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా జడ్జి ఎదుట రిమాండ్ నిమిత్తం హాజరు పర్చారు.

# తరగతి గదిలో విద్యార్థినిపై అత్యాచారం

- వీడియో తీసిన నలుగురు యువకులు
- బాధితురాలి తల్లి ఫిర్యాదుతో నిందితుల అరెస్టు - రిమాండ్

**మండవల్లి,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా మండవల్లి మండలం చింతపాడు గ్రామంలో అమానవీయ సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన ఈ నెల 15వ తేదీన జరగగా అలస్యంగా వెలుగు చుసింది. 10వ తరగతి మార్కుల జాబితాను తీసుకెళ్లేందుకు పాఠశాలకు వచ్చిన ఓ బాలిక వయస్సు 15 ను సహచర విద్యార్థి వయస్సు 15 తరగతి గదిలోకి లాక్కెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ ఘటనను అదే గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఫోన్లో వీడియో తీసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో పోలీసులు చింతపాడులో 5 గురిని అరెస్టు చేశారు. అత్యాచారానికి ఒడిగట్టిన బాలుడిని అదుపులోకి తీసుకొని విజయవాడ జువైనల్ హోమ్కు తరలించారు. బాధితురాలిని వేధింపులకు గురిచేసిన నలుగురు యువకులను అరెస్టు చేసి కైకలూరు న్యాయస్థానంలో హాజరుపరిచారు. వారికి పద్నాలుగు రోజులు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆలస్యంగా వెలుగు చూడగా బాధితురాలి తల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల కథనం మేరకు. మండవల్లి మండలంలో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో ఓ గ్రామానికి చెందిన బాలిక ఉత్తీర్ణత సాధించారు. ఈ నెల 15న మార్కుల జాబితా తీసుకునేందుకు పాఠశాలకు వెళ్లింది. ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్తుండగా అప్పటికే అక్కడ మాటువేసిన సహ విద్యార్థి బాలికను తరగతి గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఆ సంఘటనను బాలసుబ్రహ్మణ్యం వయస్సు 22,చంద్రశేఖర్ వయస్సు 22, తేజ వయస్సు 19, హరికృష్ణ వయస్సు 20 వీడియో తీశారు. అనంతరం బాలికకువీడియోచూపితమ కోరిక తీర్చాలంటూ బలవంతం చేశారు. తమకు డబ్బులు ఇవ్వాలంటూ బాధితురాలి తల్లిదండ్రులనూ బెదిరించారు. రూ.2 లక్షలు ఇస్తామని వారు ప్రాధేయపడినా వారు భారీ మొత్తంలో నగదు డిమాండ్ చేశారు. దాంతోపాటు వీడియోను వాట్సప్ గ్రూపుల్లో పెట్టడంతో బాలిక తల్లి పోలీసులను ఆశ్రయించారు. కైకలూరు గ్రామీణ సీఐ కృష్ణకుమార్, మండవల్లి ఎస్సై రామచంద్రరావు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

# ఓట్ల లెక్కింపు కోసం సర్వం సన్నద్ధం

- వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్బి.లావణ్యవేణి,పివో ఐటిడిఎ యం.సూర్యతేజ,డిఆర్ఓ డి.పుష్పమణి,తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ను ఏలూరు సమీపంలోని వట్లూరు లోని సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలలోని పలు విభాగాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి ర్యాండమైజేషన్, శిక్షణా కార్యక్రమం ఈనెల 27వ తేదీన నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యం.ముక్కంటి,ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్ఎస్కె.ఖాజావలి,చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.అద్దయ్య, నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వై.భవానీ శంకరి,కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.భాస్కర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బాబ్జి,కలెక్టరేట్ ఎవో కె.కాశీవిశ్వేశ్వరరావు,కలెక్టరేట్ లోని ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఏపీ ఈ ఏపీ సెట్ ప్రవేశ పరీక్షలు



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** ఇంజనీరింగ్,ఫార్మసీ కోర్సులలో ప్రవేశాలకు గాను గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష ఏపీ ఈఏపీ సెట్ గురువారంతో ప్రశాంతముగా ముగిసింది. ఆఖరి రోజున ఇంజనీరింగ్ విభాగంలో పరీక్షలు జరుగగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారు. శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఉదయం నిర్వహించిన పరీక్షకు 238 మందికి గాను 234 మంది పరీక్ష వ్రాసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు తెలిపారు. పరీక్షా కేంద్రం కో-ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్స్ అడ్మిన్ కొల్లా సురేష్,టిసిఎస్ ప్రతినిధులు పరీక్ష తీరును పర్యవేక్షించారు.

## అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వొద్దు



**దెందులూరు,మేజర్న్యూస్:** జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి,నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య ఆదేశాలపై పెదవేగి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో దెందులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ స్వామి సిబ్బందితో కలిసి కొవ్వలి,దోసపాడు గ్రామాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.రానున్న కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్త వ్యక్తులు ఎవరు గ్రామాలలో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు కోనుకోకుండా ఉండేలాగా కొవ్వలి దోసపాడు గ్రామాలలో క్షుణ్ణంగా ప్రతి ఇంటిని తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలను పరిశీలించిన అనంతరం సంబంధిత వాహన యజమానులకు వాహనాలను అప్పగిస్తామని, గ్రామాలలో ఏదైనా చిన్న సమస్య ఏర్పడినా పోలీసు వారికి తెలియజేస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామని,శాంతియుత పరిరక్షణ కొరకు పోలీస్ సిబ్బంది ఎల్లప్పలు అందుబాటులో ఉంటారని ఎస్సై స్వామి తెలిపారు.

## 'వ్యక్తిత్వ వికాసం,కెరీర్ గైడెన్సు పై అవగాహన





**ఏలూరు,మేజర్**న్యూస్: యువజన సర్వీసుల శాఖ,సెట్ వెల్,ఏలూరు జిల్లా కలక్టర్ వారి ఆదేశాలతో గురువారం డి.యల్.టి.సి (ప్రభుత్వ ఐ.టి.ఐ.) నందు విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం,కెరీర్ గైడెన్సు పై అవగాహన కార్యక్రమమును నిర్వహించటం జరిగిందని సెట్ వెల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యం.డి.హెచ్.మెహరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమంలో సెట్ వెల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యం.డి.హెచ్.మెహరాజ్విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సందేశంఇచ్చారు.యువతవ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కెరీర్ కౌన్సిలర్ జి.ప్రవీణ్ కృష్ణ,డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ నేషనల్ కేరేర్ సర్వీస్, వి.వరలక్ష్మి,సి.ఇ.ఒ., వెకెషనల్ గైడెన్స్ కోర్స్ మాట్లాడుతూ ఐ.టి.ఐ. విద్యార్దులు స్కిల్ వర్క్ బాగా నేర్చుకొని స్వయం ఉపాధి పొంది తద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని అవగాహన కల్పించారు.

కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా సెట్వెల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యం.డి.హెచ్.మెహరాజ్,జి.ప్రవీణ్కృష్ణ,డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ నేషనల్ కేరేర్ సర్వీస్, వి.వరలక్ష్మి,సి.ఇ.ఒ., వెకెషనల్ గైడెన్స్ కోర్స్, కళాశాల ప్రిన్సిపాల్ఉగాదిరవి,సెట్వెల్,పర్యవేక్షకులు కె.జె.కెనడి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ పర్ సర్టిఫికెట్(టిసి)పోయినది

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నివాసి చీకట్ల సురేష్ కుమారుడు చీకట్ల రుషి తెలియజేయునది ఏమనగా ది 18-5-2024వ తేదీ అనగా శనివారం నాకు చెందిన పదవ తరగతి ట్రాన్స్ పర్ సర్టిఫికెట్ జిరాక్స్ చేయించుకునేందుకు మేము నివాసం ఉంటున్న లూథరన్చర్చిసమీపమునుండిబజారుకువెళుతూ ఉండగా మార్గమధ్యలో పడిపోయినది. రుస్తుంబాధలోనిప్లైజ్ అడ్వెంటిస్ట్ స్కూల్ నుండి పొందిన సీబీఎస్ఈ సిలబస్కు సంబంధించి పదవ తరగతి పాస్ అయిన టిసి పడిపోయినది.దొరికినవారు అందజేయ వలసిన కోరుచున్నాను.

ఇట్లు,
చీకట్లరుషి
సెల్ నెంబర్ 8008423669

## విద్యార్థుల్లో విద్యా,విజ్ఞానం,వినోదం కోసమే సమ్మర్ క్యాంపులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యార్థి విద్యార్థుల్లో విద్యా,విజ్ఞానం, వినోదం కలిగించే విధంగా హేలాపురి చిల్డ్రన్ క్లబ్ సమ్మర్ క్యాంపులు ఉద్దేశ్యం అని ఐద్వా జిల్లా అధ్యక్షులు పి హైమావతి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు వి ఠాగూర్ రాజా అన్నారు. ఏలూరులో గత వారం రోజుల నుండి జరుగుతున్న హే లాపురి చిల్డ్రన్ క్లబ్ సమ్మర్ క్యాంపులలో భాగంగా గురువారం జిల్లా గ్రంథాలయం, బాలల గ్రంథాలయం,జంగిల్ బెల్ స్కూల్ వద్ద జరిగిన క్యాంపులలో వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు అని అన్నారు. ఈ కాంప్ల లో విద్యార్థులకు చిత్రలేఖనం, సంగీతం, డ్యాన్స్, అడ పిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ సెల్ఫ్ ట్రిక్స్ నేర్పుతున్నారు అన్నారు. చిల్డ్రన్ క్లబ్ సమ్మర్ క్యాంపుల కార్యదర్శి పి దుర్గా ప్రసాద్, క్యాంప్ నిర్వాహకులు జి శారద, సిహెచ్.రాజేశ్వరి, యు.దుర్గా, పవన్ తదితరులు రిసోర్స్ పర్సన్‌గా బోధిస్తున్నారు. జిల్లా గ్రంథాలయం నిర్వాహకులు సందీప్, ఇస్లామ్, బాలల గ్రంథాలయం నిర్వాహకులు కీర్తి, శోభా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని పై కిరాతకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు

**మండవల్లి,మేజర్ న్యూస్:** మండవల్లి మండలం పుల్లపరు గ్రామానికి చెందిన బాలికపై జరిగిన నిందితుడిని,వీడియో చిత్రీకరించిన నలుగురిని కఠినంగా శిక్షించాలని ఏలూరు జిల్లా మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.హైమావతి, ఎ.శ్యామల రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకున్న పోలీసు అధికారులకు అభినందనలు తెలియజేస్తు,మహిళలపై ఏదో మూల, ప్రతి రోజు అత్యాచారాలు జరుగుతున్నాయని,ఇదే మండలంలో చింతపాడుగ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని ఆకతాయిల వేధింపులు భరించలేక ఉరివేసుకుని మృతి చెందిందని తెలిపారు.దీనికి కారకుడైన, అత్యాచార వీడియోలను చిత్రీకరించి వైరల్ చేసిన నలుగురులో ఒక యువకుడు నిందితుడుగా ఉన్నట్లు తెలిసింది. ఈ అత్యాచారాలు అరికట్టే చర్యల్లు ప్రభుత్వం కఠినంగా తీసుకోనందు వల్లే జరుగుతున్నాయన్నారు. అశ్లీల చిత్రాలు,వీడియోలు నిషేధించాలని డిమాండ్ చేశారు.

# ఓట్ల లెక్కింపునకు పక్కా ప్రణాళిక

### - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వెల్లడి



**భీమవరం,మేజర్ న్యూస్:** ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సాధారణ ఎన్నికలు – 2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్,జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు పాల్గొన్నారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఆ కేంద్రంలో నిబంధనల మేరకు టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్స్ ఏర్పాటుపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత,సిసి కెమెరాలు నిఘా ఉండాలన్నారు. ఎన్నికల పరిశీలకులు,అభ్యర్థుల సమక్షంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీతో చిత్రీకరించాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ చందన దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ మద్రాపు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపును విజయవంతం చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడానికి ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, పివో ఐటిడిఎ యం.సూర్యతేజ, డిఆర్ఓ డి.పుష్పమణి తో కలిసి జిల్లాలో 7 నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో జూన్ 4వ తేదీన ఏలూరు సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా,సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందునుంచే పరిశీలించుకోవాలని తగు జాగ్రత్తలు పాటించి కౌంటింగ్ సరళిలో సమయాన్ని వృధాకాకుండా చూచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యం.ముక్కంటి,ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.అద్దయ్య, నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వై. భవానీ శంకరి, కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె. భాస్కర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బాబ్జి, కలెక్టరేట్ ఎవో కె. కాశీవిశ్వేశ్వరరావు, కలెక్టరేట్ లోని ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముదినేపల్లిలో ఘనంగా సహాయమాత ఉత్సవాలు



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ముదినేపల్లి ఆర్‌సిఎం చర్చి ప్రాంగణంలో సహాయంమాత మహోత్సవాలు స్థానిక చర్చి 55 సంవత్సరాలు నిండిన సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దైవ సందేశాలు అందిస్తుండగా పలు ప్రాంతాల నుండి వచ్చిన విశ్వాసులు ఆలపిస్తున్న సంకీర్తనలు,సంగీతం ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. గురువులు మాతంగి మరియకుమార్ , రెంటాల విజయ్ ఆధ్వర్యంలో డివైన్ మెర్సీ, ధ్యానాశ్రమంకు చెందిన ఫాదర్ థామస్,అమల్,ఫోర్ జిన్,చందు,బాలు దివ్య సప్రసధ ఆరాధన,స్వస్థతప్రార్థనలు నిర్వహించారు. ముదినేపల్లి విచారణ పరిధిలోని పలు గ్రామాల నుండి విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం జరుగు ముగింపు వేడుకల్లో వేలాదిగా పాల్గొని సహాయమాత ఆశీస్సులు పొందాలని కోరారు.

## బుద్ధుని బోధనలు ఆచరణీయము



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం నందు అధ్యక్షులు మేతర అజయ్ బాబు అధ్యక్షతన గౌతమ బుద్ధుని జయంతి కార్యక్రమం గురువారం జరిగింది. బుద్ధుని చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ కార్యక్రమనకు చైర్ పర్సన్ అడుసుమిల్లి నిర్మల మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచ శాంతిని కోరేలా మనుషులందరూ సమానమని అజ్ఞాని వీడి జ్ఞానాన్ని పొందాలని ప్రబోధించారని అన్నారు. మాతృదేవోభవ సంస్థ కార్యదర్శి కూచిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ప్రేమ తత్వాన్ని అహింస బోధనలను అందించి శాంతి స్థాపనకు కృషి చేశారని ప్రతి మనిషి బుద్ధుని బోధనలు ఆచరించి నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులుకులూరి చిన్నబాబు, కాశీ గౌతమ్, రాచేటి ఎఫ్రెయిన్ కుమార్, వినుకొండ సంజన, అరవిన్, టైటాన్ రవి ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల ద్వారా ఇంటి దగ్గర ఇచ్చే పించన్‌లు అపేసిన టిడిపి

### - వైసిపి నేత,డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** వృద్ధులు,వికలాంగులకు ఇంటి వద్దకు వాలంటీర్లు ద్వారా పెన్షన్ అందకుండా చేసింది టిడిపి అని వైసిపి నేత,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ అన్నారు. గురువారం ఆయన వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇపుడు ఒక వృద్ధుడును తీసికొని ప్రచారం కోసం ఎమ్మెల్యే బ్యాంక్ వద్ద కు వెళ్ళడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ తో పిటిషన్ వేయించి, వృద్ధులపై కనీసం జాలి లేకుండా చేసింది టిడిపి అని ఆయన విమర్శించారు. పాలకొల్లు పట్టణంలో దమ్మయపత్రి డ్రైన్ పనులు వైసీపీ ప్రభుత్వంలో చేయకుండా చేసింది ఎమ్మెల్యే అని ఆయన ఆరోపించారు. గత టిడిపి హయంలో నష్టంతో పనులు చేస్తున్న ఒక యువ కాంట్రాక్టర్ టిడిపి నేతలు ఏడిపించడంతో ఆయన స్వయంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. డాక్టర్ బాబ్జి హయాంలో డ్రైన్ పనులు ప్రారంభించగా, బంగారు ఉషారాణి హయంలో 4 కోట్లు పనులు చేసారని అయితే తరువాత టిడిపి హయాంలో పనులు జరగకుండా చేశారని ఆయన ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో రూ.470 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మించడానికి నిర్ణయించారని తెలిపారు. పాలకొల్లులో చెత్త రీసైకిలింగ్ చేసింది, వైసీపీ ప్రభుత్వ హయాంలోనని గుర్తుతెరగాలన్నారు. టిడిపి హయాంలో వేసిన రోడ్లు వర్షాలకు పాడయ్యాయని,నాసిరకం పనులు చేయించి కాంట్రాక్టర్ వద్ద సొమ్ము గుంజిన ఘనత తమదేనని అన్నారు.

## "మున్సిపల్ డ్రైవర్లకు మూలవేతనం ప్రకారమే జీతాలివ్వాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు మూలవేతనం ప్రకారం జీతాలు చెల్లించాలని ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజారోగ్య శాఖలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సిబ్బందికి మూల వేతనం ప్రకారం జీతాలు చెల్లించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ నగర పాలక సంస్థకు చెందిన పిహెచ్.నాన్ పిహెచ్ వర్కర్స్ కు సంబంధించి 9 మందికి 2022 ఏప్రిల్ నెలకు ముందే పీహెచ్ ట్రాక్టర్ డ్రైవర్స్ గా పదోన్నతి ఇచ్చారని తెలిపారు. నెలకు ఒక్కింటికి రూ.5వేలు చొప్పున గత 2 సంవత్సరము లుగా ఒక్కొక్క రూ.1 లక్షా 20 వేలు జీతం నష్టపోయారన్నారు. ఈ డ్రైవర్స్ పదోన్నతి విషయమై నగరపాలక అధికారులు కమిషనర్, అదనపు కమీషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంబంధిత డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీర్ , తదితర అధికారులు తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. అధికారులు తక్షణం జోక్యం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించాలని అప్పలరాజు కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డి.అప్పా రావు, ట్రాక్టర్ డ్రైవర్స్ ఉన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన జెసి బి.లావణ్య వేణి



**ఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను జాయింట్ కలెక్టర్,దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి గురువారం తనిఖీచేశారు. ఏలూరు లోని సర్.సి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను ఆమె పరిశీలించారు. ఈవీఎంల భద్రత అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ఈవీఎం లకు తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్‌లో ఆమె సంతకం చేశారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు.

# సిపిఎఫ్ ఫ్యాక్టరీ మూసివేత







### - రోడ్డును పడ్డ ఉద్యోగులు

**గణపవరం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా గణపవరం సరిపల్లె గ్రామంలో గత 11 సంవత్సరాలుగా సిపిఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫీడ్ మిల్లు చేపలు,రొయ్యలు మేతల తయారీ పరిశ్రమ థాయిలాండ్ దేశానికి చెందిన కంపెనీ భారీ లాభాలతో ఫ్యాక్టరీ నడిచింది.అయితే దేశ వ్యాప్తంగా నష్టాల్లో ఉందని యాజమాన్యం సాకుగా చూపించి ఫ్యాక్టరీని థాయిలాండ్ యాజమాన్యం మూసి వేయడం జరిగింది. దేశంలో ఉన్న సిపిఎఫ్ గ్రూప్ ఫ్యాక్టరీలు అన్ని రన్నింగ్ లో ఉన్నాయి. గణపవరం ఫ్యాక్టరీ మాత్రమే మూసివేయటం జరిగింది. అందులో పని చేసే ఉద్యోగులకు ఏ విధమైన ఉద్యోగ భద్రత కల్పించడం జరగలేదని కానీ యాజమాన్యం ఉద్యోగులుగా తీసుకున్నప్పుడు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చింది. అది నెరవేరకుండానే యాజమాన్యం చేతులెత్తేసింది. ఉద్యోగులు మీద ఆధారపడిన కుటుంబం నడిరోడ్డు మీద వదిలేసింది.

బుధవారం నుండి ఫ్యాక్టరీ గేటుకు తాళాలు వేసి అందులో పనిచేసే ఉద్యోగులను ఫ్యాక్టరీలోకి రానివ్వకుండా చేసింది.ఈ సమస్యపై జిల్లా అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఎఫ్ ఫ్యాక్టరీ ఉద్యోగులు కోరుచున్నారు.

## అనుమతులు లేని సభలు,సమావేశాలు,ర్యాలీలు నిషేధం



**పోలవరం,మేజర్‌న్యూస్:** పోలవరం నియోజక వర్గం పోలవరం పోలీసు స్టేషన్,మండల పరిధిలో గల అన్ని పార్టీ నాయకులకు,ముఖ్య కార్యకర్తలకు యస్.డి.పి.ఓ ఎన్.సురేష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మధుబాబు సారధ్యంలో ఓట్ల లెక్కింపునకు ముందు,ఆ తరువాత శాంతి భద్రతల పరిరక్షించుటకు శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సెక్షన్ 144 సీఆర్పీసి, పోలీస్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున జూన్ 4 వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా 4,5,6 తేదీలో మండలంలో ఏ ప్రాంతంలో కూడా గుంపులుగా ఉండుట, అనుమతి లేని సభలు,సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుట,బాణాసంచా ప్రయోగించుట,ఉద్దేశపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. సోషల్ మీడియాలో వదంతులను ప్రచారం చేయడం నేరం అని తెలియజేస్తూ,సాధారణ జన జీవనానికి ఎటువంటి విఘాతం కలిగించరాదని,అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు. సంబంధిత నాయకులు వారి అనుచరులు,కార్యకర్తలు, అభిమానులకు ఈ విషయంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించి వారిని అదుపు చేసి శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పోలవరం యస్.ఐ.పవన్ కుమార్,సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** విద్యుత్ పంపిణీ సంస్థ సూపెరింటెండెండింగ్ ఇంజినీరు సాల్మన్ రాజు స్థానిక రామచంద్రరావు పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి గుడివద్ద తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉద్యోగులచే ఏర్పాటుచేబడిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రంలో గురువారం ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజు మాట్లాడుతూ పట్టణంలోని ప్రముఖ వాణిజ్య కేంద్రాల వద్ద ఉండడంతో వివిధ కారణాలతో పట్టణానికి వచ్చే ప్రజలకు ఉచిత మజ్జిగ ద్వారా దాహార్తిని తీర్చడం ఎంతో మంచి పుణ్యకార్యమని చెప్పారు. జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని,వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈ ఈ జె.పి.బి.నటరాజన్, అదనపు ఈఈడి.ప్రసన్నవల్లి, ఏ.జి. సత్యనారాయణ,ఎస్.బలుసుబాబు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లేఖరి చంద్రరావును పరామర్శించిన టీడీపీ నేత శ్రీధర్



**పెంటపాడు, మేజర్ న్యూస్:** పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామంలో లేఖరి చంద్రరావు తల్లి ఇటీవల స్వర్గస్తులైనారు. గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ వారి కుటుంబ సభ్యులకు చంద్రరావు తల్లి మరణానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరితో పాటు కొందరు తెలుగుదేశం నాయకులు పరామర్శించారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో చండి హెూమం



పాలకొల్లు,మేజర్‌న్యూస్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో గురువారం పౌర్ణమి సందర్భముగా చండి హెూమం నిర్వహించడం జరిగినది, ఈ చండి హెూమం లో 26 మంది దంపతులు పాల్గొన్నారు,

వీరికి శ్రీస్వామి వారి శేషవస్త్రములు ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, కార్యనిర్వ హణాధికారి యాళ్ళ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు